గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఆర్.సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ .ఎ. శంకర్ నారాయణ

ఎఫ్.సి.ఏ.ఏం.పి.నెం.265/2015

మరియు ఎఫ్.సి.ఏ.నెం.157/2015

**ఉమ్మడి తీర్పు:-** (న్యాయమూర్తి ఆర్. సుభాష్ రెడ్డి ద్వారా వెలువరించబడినది)

పిటిషనరు, ఓ.పి.సంఖ్య.1470/2009 కేసును అడిషనల్ ఫ్యామిలీ కోర్టు, హైదరాబాదులో దాఖలు చేయగా, వారు ఆ అప్లికేషనులో తేది.07-07-2014. నాడు ఉత్తర్వును జారీ చేసిరి. దాని వలన వ్యథ చెంది, ఫ్యామిలీ కోర్టుల చట్టములలోని విభాగము 19 క్రింద ఈ అప్పీలును దాఖలు చేసెను.

2. దీనిలో అప్పీలుదారు, హిందూ వివాహ చట్టములోని విభాగము 13(1)(ఐఏ) క్రింద పిటిషన్ దాఖలు చేసి, తనకు ప్రతివాదితో తేది.28-06-2017న జరిగిన వివాహము రద్దు చేయాలని కోరెను. ప్రతివాది, అదే సమయములో, చెప్పినట్టి ఓ.పి.లో కౌంటర్ క్లెయిమును, వేరే ఆరోపణలతో దాఖలు చేసి, వారి వివాహము రద్దు చేయాలని కోరెను. ఫ్యామిలీ కోర్టు వారు తేది.07-07-2014 నాటి ఉత్తర్వు మరియు డిక్రీ ద్వారా అప్పీలుదారుని పిటిషన్ ను కొట్టివేసి, ప్రతివాది వేసిన కౌంటర్ క్లెయిములో డిక్రీని మంజూరు చేసి, వారి వివాహమును రద్దు చేసిరి. అప్పీలుదారు రూ. 10,00,000/- (పది లక్షల రూపాయలు)లను శాశ్వత భరణముగా ప్రతివాదికి చెల్లించవలెనని ఆదేశించిరి.

3. అప్పీలు విచారణ కొరకు వేచియుండగా, సి.పి.సి.లోని ఆర్డర్ 23, నిబంధనలు 1 మరియు 3 క్రింద కక్షిదారుల మధ్య కుదిరిన రాజీని బట్టి, అప్పీలును ఆమోదించాలని ఎఫ్.సి.ఎ.ఎమ్.పి.సంఖ్య.265/2015ను దాఖలు చేసిరి. అట్టి రాజీ షరతులను తేది.15-06-2015 నాడు లిఖిత పూర్వక రాజీ ఒప్పంద పత్రముగా మార్చిరి.

4. కేసు విచారణకు వచ్చినపుడు కక్షిదారులు హాజరుగానున్నారు. మరియు కక్షిదారులను వారి సంబంధిత న్యాయవాదులు గుర్తించిరి.

5. ఎఫ్.సి.ఎ.ఎమ్.పి.నెం.265/2015కు జత చేర్చిన, ప్రమాణ పత్రములో పేర్కొన్న కారణముల దృష్ట్యా, అట్టి పిటిషన్ వారు కోరినట్లుగా ఆమోదించడమైనది. ఫలితముగా, ఎఫ్. సి.ఎ.సంఖ్య.157/2015 ఆమోదించబడెను. తేది.15-06-2015 నాటి అవగాహనా మెమోలోని షరతులు, నియమముల ననుసరించి, కక్షిదారుల పరస్పర సమ్మతితో, అప్పీలుదారు, ప్రతివాది మధ్య జరిగిన వివాహము రద్దు చేయబడెను. షరతులు పొందుపర్చిన రాజీ మెమో, డిక్రీలోని భాగముగా ఉండును. ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

పెండింగ్ లో ఉన్న ఇతర దరఖాస్తులు ఏదైనా ఉంటే అవి ముగించబడినవి.

ఆర్. సుభాష్ రెడ్డి, న్యాయమూర్తి

ఎ. శంకర్ నారాయణ, న్యాయమూర్తి

తేదీ: 15, జూన్ 2015.